# సింహరాశి - 2013 సంవత్సరములో మాస ఫలితాలు

## జూలై 24-ఆగస్టు 23 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.

**2013 : జనవరి : –** చేపట్టిన వ్యవహారములు,వివాదాస్పద కార్యములు విజయవంతమౌతాయి. భూమి, విద్య, వాహన సంబంధిత విషయములలో లాభము చేకూరుతాయి. ఆర్థిక వ్యవహారముల యందు... జీవిత భాగస్వామి తోడ్పాటు మీకు వెసలు బాటును కలిగిస్తుంది. మరమ్మత్తులు, పన్నులు వంటి వాటికి ఖర్చులను చేయవలసి వస్తుంది. " పుణ్యక్షేత్రమును– దర్శించాలన్న" ఓ కోరిక నెరవేరుతుంది. " ఆత్మ గౌరవము, అభిమానములు–తాత్కాలిక ప్రయోజనముల కన్నా ముఖ్యమని భావించి అలానే ప్రవర్తిస్తారు. మీ ప్రవర్తనలు, మాటలు కఠినముగా ఉన్నా అవి ఖచ్చితమని భావించి, అలానే ప్రవర్తిస్తారు. దీని వలన.. మీకు మానసిక సంతృప్తి కలుగుతుంది. స్థిరాస్తి వ్యవహారములు కలిసి వస్తాయి. నూతన వస్తువుల కొనుగోలుతో... మీరు సౌకర్యములను ఏర్పరచుకుంటారు. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మిదేవి పూజ చేయండి. అష్టముఖి రుద్రాక్ష ధరించడం శుభప్రదం.

**2013 : ఫిబ్రవరి : –** మీ మౌనము, సహనములు– మేలును చేస్తాయి. కొందరితో ఉన్న సంబంధములను మానుకోవాలను కున్నా అవి ఫలించే అవకాశం లేదు. మీ ప్రత్యర్థులు భంగ పడతారు. ముఖ్య ప్రయాణములను వాయిదా వేస్తారు. శారీరకముగా, మానసికముగా.. అలసట, పనిభారము, ఆర్థిక భారములను, సూచిస్తున్నది. మీకు కృషికి తగిన కీర్తి లభిస్తుంది. కార్యాలయములోని ఆధిపత్యమునకు కొన్ని సవాళ్ళు ఎదురౌతాయి. కొంతమంది ప్రవర్తన ఇష్టము లేకపోయినా, అభ్యంతర కరముగా ఉన్నా సరే... మౌనమును వహిస్తారు. సమయము కొరకు నిరీక్షిస్తారు. వాహన అసౌకర్యమును అధిగమిస్తారు. ఒక గ్రూపును విడదీసి కొంతమంది వ్యక్తులను మీ వైపుకు మరల్చుకుంటారు. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేయుట, నాగ సింధూర ధారణములను చేయుట చాలా మంచిది. స్థిరత్వము, ధైర్యముల వలన చాలా ఫలితములను సాధిస్తారు. వాహన సంబంధిత విషయాలు కలిసి వస్తాయి.

**2013 : మార్చి : –** చిన్ననాటి స్నేహితులను కలుసుకొని కాలమును ఆనందముగా గడుపుతారు. మీరు అభిమానించిన వ్యక్తులు ఇబ్బందులలో పడుట.... మానసిక బాధకు కారణము అవుతుంది. వారికి రహస్యముగా, పరోక్షముగా సహాయ పడతారు. " మాటమీద నిలబడే వ్యక్తి " అని చాలా విషయములలో మీ గురించి శ్లాఘించ బడుతుంది. మీకు మాటను ఇచ్చిన వారు.. వాయిదాలతో కాలక్షేపమును చేయవచ్చును. "ఆర్డర్‌లు, ధనము ముఖ్య పత్రములు చేతికి అందుతాయని రూఢిగా తెలుస్తుంది. ఇష్టదేవతా ప్రార్థనలు చేయుట మంచిది. ఆరోగ్య పరమైన విషయములలో ప్రత్యేక శ్రద్ధను వహించాలి. ఆర్థిక వ్యాపార లావాదేవీలు ఏదిశగా వెళుతున్నాయి? అని గ్రహించుటే కష్టమౌతుంది. స్వయంకృతాపరాధములు, పొరపాటు నిర్ణయములు, నోరు జారుట వంటివి, సంభవించకుండా మీరు జాగ్రత్త పడాలి. గ్రహణ జాగ్రత్తలు తీసుకోండి ముఖ్య కార్యాలను వాయిదా వేయండి. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించి నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

**2013 : ఏప్రిల్ : –** నూతన కార్యక్రమములను గురించి స్పష్టమైన అవగాహనకు వస్తారు. దురమయ్యారని మీరు భావించిన వర్గము చేరువ అవుతుంది. మీరంటే ఇష్టపడే వ్యక్తుల పేరుమీద, సంతానము పేరు మీద, కొంత పెట్టుబడిని పొదుపు చేస్తారు. అనుకున్న కార్యకలాపములు నెరవేరుట వలన ఆత్మ విశ్వాసము మరింత బలపడుతుంది. చక్కగా యోచనలను చేసి పనులను చేయుట వలన....గౌరవ మర్యాదలు.. పెంపొందుతాయి. వ్యాపార ఉన్నతికి.. సిబ్బంది సహాయ, సహకారములు బాగా దోహద పడతాయి. దైవ సంబంధితమైన కార్యములకు, మనసు ఉరకలెత్తినా... శరీరము అందుకు సహకరించక పోవచ్చును. పెద్దల సలహాలను తీసికోండి! వ్యక్తిగత విషయముల లోనికి, కుటుంబ సమస్యల లోనికి బయటి వ్యక్తుల ప్రమేయమును రానీయకండి. కుటుంబ పురోగతి బాగుంటుంది. అష్ట గణపతి పీఠమును అర్చించి శ్రేయస్సు పొందండి.

**2013 : మే: –** సరియైన సమయములో చేపట్టిన పనులను సత్వరమే చేయుట మంచిది.సామరస్యముగా, చతురోక్తులతో సాగే.. మాటలు ప్రసంగములు ఈ మాసములో మీకు ఎంతగానో ఉపయోగపడతాయి. మీలోని వ్యక్తిగత ప్రతిభ, మంచితనము, కష్టపడి పనిచేసే తత్త్వము ఇవి.. పెద్దలు ఉన్నత స్థానములోని వారి అభిమానమునకు, ఆదరణకు కారణమౌతాయి. క్రమశిక్షణ లోపించకుండుటకై... జాగ్రత్తను వహిస్తారు. సంయమనముతో, నేర్పుతో, అన్ని విషయములను గ్రహించి మీకు ఉపయోగపడే.. అంశములను వ్యక్తులను ఎంచుకుంటారు. సుదూర ప్రాంతములలో నుండి అనేక సందేశములు భవిష్యత్‌లో మీకు బాగా ఉపయోగపడే వ్యక్తుల అభిమానము, వారి వైఖరి తెలుస్తుంది. " భవిష్యత్‌లో ఉపయోగపడే.. సంస్థల వ్యక్తుల అభిమానము, అనుబంధము, వారి స్థాయి ఎలాంటిది అనే విషయములను తెలుసుకుంటారు. మీ నుండి అధిక ప్రయోజనములను ఆశించిన వారు భంగపడతారు. మీ నిర్ణయములు సరైనవేనని మీ ఆత్మీయ సహచర వర్గము వారు మెచ్చుకుంటారు. అష్టమూలికా గుగ్గిలంతో నిత్యం ధూపం వేయడం అన్ని విధాలా శ్రేయస్కరం.

www.mulugu.com

**2013 : జూన్ : –** పొలము స్థిరాస్తుల తాలూకు, రావలసిన ధనము, చేతికి వస్తుంది గృహ సంబంధమైన వ్యవహారములు కొంత అశాంతికి కారణము కావచ్చును. తప్పుడు లెక్కలు, అబద్ధములు మీ దృష్టికి వస్తాయి. మీ నమ్మకము కన్నా మీ ఇంటిలోని వారి ఊహే నిజమౌతుంది. సౌకర్యములు పెరుగుతాయి. శ్రమ అధికము అవుతుంది. ఫలితములు మీ చేతికి అందక పోయినా కనుచూపు మేరలోనే... మీ కృషికి తగిన ఫలితము కనిపిస్తుంది. కోర్టు వ్యవహారములు ఆకస్మికముగా అనుకూలము అవుతాయి. కోర్టు వెలుపల మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కారమునకు ప్రత్యర్థి వర్గము...మిమ్ములను అశ్రయిస్తుంది. " చట్టమా? లేక నైతిక ధర్మమా? అనే నిర్ణయమును తీసికోవలసి ఉంటుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనివ్వాలని యోచిస్తారు. ఆర్థిక విషయములలో నిజముగా సహాయపడే వారెవరో మీరు గ్రహించగలుగుతారు. నూతన కార్యక్రమములను గురించి ఆలోచనలు, చర్చలు మాటల రూపము లోనికి వస్తాయి. నాగ సింధూరం ధరించి ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి పూజ చేయడం మంచిది.

**2013 : జూలై : –** వృత్తి వ్యాపారముల పరముగా సమయ స్ఫూర్తి అవసరమౌతుంది. సమాధానములు లేని, పరిష్కారములు గాని కొన్ని విషయములను సమయ స్ఫూర్తితో, నిబ్బరముతో వ్యవహరించి ప్రతిష్టను కాపాడుకుంటారు. అన్ని పనులను సకాలములో నిర్వహించే సమర్థవంతమైన శక్తి కొరకు ఆలోచనలను చేస్తారు. "మిమ్ములను అభిమానించే వారికి గట్టిమేలును చేయాలని " నిర్ణయించుకుంటారు. " సమయమును, పరపతిని వెచ్చించాలి" అని దృఢముగా ... ఓ స్పష్టమైన అవగాహనకు వస్తారు. విలువైన వస్తువులను కొనుగోలు చేయునప్పుడు తగు జాగరూకతను వహిస్తారు. మిమ్ములను మోసము చేసే యత్నములు ఫలించవు. అనుభవము.. చాలా విషయములలో గురు తుల్యమైనదని రుజువు అవుతుంది. రాబోయే కాలములో.. చెల్లించ వలసిన ధనమును గూర్చి, ఇప్పుడే చర్చలు, ఘర్షణలను పడవద్దు. సమయము, సందర్భము వచ్చినప్పుడు మీ అభిప్రాయములను వ్యక్తము చేయండి. రెచ్చగొట్టే ప్రసంగములను పట్టించుకోవద్దు!! స్వల్పమైన ఖర్చులతో... మంచి గుర్తింపును ముఖ్యుల వద్దన పొందుతారు. మీకంటే అధికముగా శ్రమించిన వారికి లభించ వలసిన ప్రాధాన్యతకు సమానమైన ప్రాముఖ్యత మీకు లభిస్తుంది. లక్ష్మీ తామర వత్తులతో దీపారాధన చేయడం వలన మేలు జరుగుతుంది.

**2013 :ఆగస్టు : –** డాక్యుమెంట్స్, స్టేషనరీ కొనుగోలు ఖర్చులు అధికం అవుతాయి. ఫర్నిచర్ ట్రావెలింగ్ సంబంధిత బిల్లు,క్లెయిమ్‌లు కొన్ని సలహాలతో.. అంగీకరించబడతాయి. రచయితలు, కళాకారులు, న్యాయవాదులు, నైపుణ్యత ప్రాధాన్యము గల .... వృత్తి వ్యాపార వర్గముల వారు మంచి గుర్తింపును పొందుతారు. మీ తోటి వారిని అంచనా వేసి.. వారికి తగినట్లుగానే ప్రవర్తించాలి. అని గట్టి నిర్ణయము తీసుకుంటారు. శాశ్వత ప్రయోజనములను చేకూర్చే అధికార పత్రముల మీద మీ సంతకములు జరుగ వచ్చును. గృహాలంకరణకు, సౌఖ్యము కొరకు కొన్ని వస్తువులను ఖరీదు చేస్తారు. క్రెడిట్ కార్డ్, పాస్‌పోర్ట్ వంటివి, ఇతరులకు ఏకారణముతో నైనా సరే అప్పగించవద్దు! " ఆత్మీయత, అనుబంధములు, మంచి మాటలతో... గొప్ప గొప్ప కార్యములను సులువుగాసాధించవచ్చును" అని నిరూపిస్తారు. " వివాదాస్పద మౌతుంద"ని భావించిన విషయము వివాద రహితముగా పరిష్కారమౌతుంది. సిద్ధ గంధముతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించడం వలన మరింత మంచి ఫలితాలు పొందవచ్చు.

**2013 : సెప్టెంబరు : –** అవసరమైన.. కాగితములను, రసీదులను, జి.ఓ.లను జాగ్రత్తగా తీసికొనుట చాలా మంచిది. విద్యార్థులైన మీ సంతానమునకు తగిన ప్రోత్సాహము లభిస్తుంది. కార్యాలయములోని సిబ్బంది... సహాయ సహకారములు మీకు పూర్తిగా లాభిస్తాయి. చాలా కాలముగా... పరిష్కారము గాని కుటుంబ సమస్య పరిష్కారమవుతుంది. సరస్వతీ తిలకమును ధరించుట సర్వదా లాభదాయకము వైద్య విధానములో నూతన పద్ధతులను అవలంబించుట వలన... ఆరోగ్యము త్వరగా మెరగౌతుంది. అభిమాన వ్యక్తులతో చేయు పర్యటనలు, సమావేశములు మనోల్లాసమును కలుగజేస్తాయి. మీ మాటలకు, మంచి తనమునకు గాను సమాజములో మీకు గౌరవ ప్రతిష్ఠలు పెంపొందుతాయి. విదేశీ ఉద్యోగ ప్రయత్నములకు, కంప్యూటర్ సంబంధిత విద్య మొదలగు వాటికి...అనుకూల సమయము. విదేశీ వస్తువుల కొనుగోలుకు ధనమును బాగా ఖర్చు చేస్తారు. షేర్లు, పెట్టుబడులు, మొదలగునవి నెమ్మదిగా అనుకూలిస్తాయి. ప్రభుత్వ అధికారులతో వృత్తి పరమైన ప్రమోషన్ విషయములను గురించి చర్చిస్తారు. మీ మీద నిందారోపణలను చేసే వ్యక్తుల విషయములో తగు జాగ్రత్తను వహించండి! శ్రమించిన దానికి తగిన ప్రతిఫలము వస్తుంది. కాని గ్రహణ దోషాల వల్ల ఫలితాలు చేతికి అందేలోపు కొన్ని ఆటంకాలు రావచ్చు. మూఢమి రావడం కూడా మంచిది కాదు. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

**2013 : అక్టోబరు : –** వృత్తి యందు చూపించిన నిర్లక్ష్యము వలన.. అధికారుల నుండి మాట పడవలసి వస్తుంది. జాయింట్ వ్యవహారములు, కాంట్రాక్ట్‌లు మొదలైన వాటికి సంబంధించిన వ్యవహారములను వాయిదా వేయవద్దు! సోదరుల నుండి భాగస్వాముల నుండి మీరు ఆశించిన సహాయము లభించక పోవచ్చును. కాంట్రాక్ట్‌లు, కంపెనీలు, ప్రభుత్వ కార్పొరేషన్‌ల వంటి సంస్థల నుండి రావలసిన ఉత్తర్వులు మీ చేతికి అందవచ్చును. పని ఒత్తిడి అధికంగా ఉన్నప్పటికీ వృత్తి ఉద్యోగములలో మీ సృజనాత్మకత బుద్ధికుశలత బాగా లాభిస్తాయి. ప్రభుత్వ అధికారులతో, ఉన్నతాధికారులతో సంభాషించు నప్పుడు బాగా ఓర్పును వహించండి.

www.mulugu.com

మీ సంతానము గృహ సంబంధితమైన కార్యకలాపములలో తమ వంతు సహాయమును అందజేస్తారు. వ్యాపార భాగస్వాముల సహకారము పూర్తిగా లభించుట వలన మంచి అభివృద్ధిని సాధిస్తారు. మీ జీవిత భాగస్వామితో సంతానముతో కలిసి పుణ్యక్షేత్రములను సందర్శిస్తారు. కార్యకలాపములతో.. విశ్రాంతి లేకుండా గడుపుతారు. వృత్తి రీత్యా ప్రయాణములను చేయునప్పుడు వాహన విషయములో తగు జాగ్రత్తలను పాటించుట అవసరము. వ్యాపార ఉద్యోగముల నందలి కొన్ని విషయములలో అబద్ధములాడ వలసి రావచ్చును. మేధో దక్షిణామూర్తి రూపు ధరించండం వలన మరింత అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

**2013 : నవంబరు : –** అధికారుల వద్ద పెండింగ్ నందున్న కార్యక్రమములు పూర్తి అవుతాయి. అతి కష్టము మీదనే అనుకూలమైన ఆర్డర్స్ వస్తాయి. ప్రతి కార్యక్రమమూ పురోగతిలో నున్నా... ఏదో ఒక మెలిక ఏర్పడుతుంది. ఐతే... చెప్పుకోదగిన నష్టము మాత్రము రాదు. మీకున్న ప్రత్యర్థి వర్గముల వారు కొద్దిగా పురోగతిని సాధించిననూ అది తాత్కాలికమే! న్యాయమైన ప్రతిపాదనల కన్నా తలా–తోక లేని ప్రతిపాదనలు మంచి ఫలితములను సాధించుట, ఉన్నత స్థాయి వ్యక్తుల అభిమానమునకు నోచుకొనుటను మీరు గమనిస్తారు. ఈ గమనికలు, సంఘటనలు మీలో సమయోచితమైన మార్పునకు దారి తీసే అవకాశములను కలిగిస్తాయి. దైవ కార్యములను, పుణ్యక్షేత్ర సందర్శనలను చేస్తారు. కుటుంబ స్థితి పురోగతిలో నుండుట సంభవము! అష్టమూలికా తైలంతో నిత్యం దిపారాధన చేయడం చెప్పదగిన సూచన.

**2013 : డిశంబరు : –** విలువైన వస్తు–సామగ్రి దరికి చేరుతుంది. ఋణములు కొంతమేరకు లభిస్తాయి. నూతన వ్యవహారములకు శ్రీకారం చుడతారు.రావలసిన ధనము, చేతికందుతుంది. ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లింపులను కాస్త ఆలస్యముగా చెల్లిస్తారు. రాజకీయ పరపతి, ప్రజా సంబంధముల అభివృద్ధి, కీర్తి లభిస్తాయి. విద్యా సంబంధమైన విషయములకు వెచ్చించిన ధనము తగిన సత్ఫలితములు కలుగుతాయి. స్త్రీల అనారోగ్యము మానసిక ఆందోళనలను కలిగించవచ్చును. ఇందు కొరకు కొంత సమయమును వెచ్చించవలసి ఉంటుంది. కొద్దిపాటి స్పర్థలు,చర్చలు వంటివి ఇబ్బందిని కలిగించినా.. శుభకార్యములను, కఠిన కార్యములను పూర్తి చేస్తారు. గృహ సంబంధమైన ఖర్చులను తగ్గించే యత్నములను, ఆదాయమునకు అదనపు మార్గములను అన్వేషిస్తారు. ప్రభుత్వ సంబంధమైన చిక్కులను అతి యుక్తిగా తప్పించుకో గలుగుతారు. పోరాడి దూర ప్రాంత అవకాశములను సాధిస్తారు. ఉద్యోగములో స్థాయి పరపతి పెరుగుతుంది. కండరములకును, కీళ్ళకును సంబంధించిన ఇబ్బందులు సంభవము. నాగ సింధూరం ధరించండి.

www.mulugu.com